# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 06.04.2022

## 23వ అఖిల భారత మహాసభల సందర్భంగా
## ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) పతాకావిష్కరణ

పార్టీ అఖిల భారత 23వ మహాసభలు కేరళ రాష్ట్రంలోని కన్నూరులో నేటి నుండి ప్రారంభమై 10వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ వున్న ప్రతిగ్రామంలోనూ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించాలనే పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హైదరాబాదులోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు జె బాబూరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ఆవిష్కరించారు.

సారంపల్లి మాట్లాడుతూ భారతదేశంలో విప్లవ సాధనకు తీసుకున్న ఎత్తుగడలు, వాటిఫలితాలు, భవిష్యత్‌లో అనుసరించాల్సిన ఎత్తుగడలు, పార్టీ నిర్మాణం తదితర అంశాలన్నీ ఈ మహాసభల్లో చర్చకు రానున్నాయి. గత, ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరించాయి. దీంతో పేదలు మరింత పేదలుగా మారి, ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారన్నారు. కరోనా కాలంలో కూడా కార్పొరేట్ సంస్థలు బాగా లాభాలు సంపాదించాయి. కార్మిక, కర్షక నాయకత్వాన జనతా ప్రజాతంత్ర సంఘటన సాధించడమే లక్ష్యంగా మన ఎత్తుగడలు మహాసభలో తీసుకోవడం జరుగుతుంది.

పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ ఈ కాలంలో దేశంలో కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కుమ్మక్కైయ్యారు. కరోనా తర్వాత కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసరాల ధరలు రోజురోజుకు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేస్తున్నది. ఈ కాలంలో నరేంద్రమోడీ-అమిత్‌షా అనుకుంటే వారు ఏదీ వెనక్కు తీసుకోరు అనేతరుణంలో సంవత్సరన్నర కాలంపాటు రైతాంగ ఒక మహత్తర కార్యక్రమం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కు కొట్టగలిగింది. కార్మిక సమ్మెలు ఈ కాలంలో కోట్లాది మందితో ఉధృతంగా జరిగాయి. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినప్పటి నుండి మహత్తరమైన పోరాటాలు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, కేరళలోని వున్నప్రవాయిలార్ పోరాటం, పశ్చిమబెంగాల్లో జరిగిన తెబాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీల పోరాటాలు చరిత్ర సృష్టించాయి. వీటన్నింటిని సమీక్ష చేసి రాబోయే కాలంలో మతోన్మాదానికి, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా విశాలమైన ఐక్య ఉద్యమాలతో పాటు, వామపక్షాల ఐక్య ఉద్యమాలు నిర్మించే దిశగా కూడా ఈ మహాసభల్లో చర్చ జరిపి, ప్రజలెదుర్కొంటున్న వివిధ సమస్యలపై తీర్మానాలు చేయబడతాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టడానికి సమరశీల పోరాటాలు చేయడమే కర్తవ్యంగా వుండాలని సాగర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ప్రసాద్, కోట రమేష్, శోభన్ నాయక్, రాష్ట్రకేంద్రంలో వున్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆఫీస్**